# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

18 వ వసంతంలోకి

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

మంగళవారం 31 డిసెంబరు 2024








## ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటర్ జాబితా పూర్తి

### : జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి...మెదక్ - నిజామాబాద్- అదిలాబాద్ - కరీంనగర్ ఉపాధ్యాయ నియోజకవర్గం మొత్తం, అలాగే పట్టభద్రుల ఓటరు జాబితాను 30.12.2024 తేదీన (ఈ రోజు) ప్రచురించినట్లు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ జాబితా రెవెన్యూ డివిజనల్ కార్యాలయాలు, తహసీల్దార్ కార్యాలయాలు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాలు, మండల విద్యాధికారి కార్యాలయాలు, జిల్లా విద్యాధికారి కార్యాలయం, ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ట్ ఆఫీసర్స్ కాంప్లెక్స్, అలాగే ఉపాధ్యాయ నియోజకవర్గానికి సంబంధించిన పోలింగ్ స్టేషన్ల వద్ద, పట్టభద్రుల నియోజకవర్గ నియోజకవర్గ స్టేషన్ ల వద్ద వద్ద పరిశీలన కోసం అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.జిల్లాలో నమోదైన ఉపాధ్యాయులు, అలాగే పట్టభద్రులు తమ ఓటర్ జాబితాను వివరాలను పరిశీలించి, సరిచూసుకోవాలని కలెక్టర్ సూచించారు.మెదక్ జిల్లాలోని ఉపాధ్యాయ ఓటర్ల వివరాలు:పోలింగ్ స్టేషన్స్-21,(1)పురుషులు: 766 2) స్త్రీలు: 515,3)ట్రాన్స్ జెండర్స్-00,మొత్తం ఓటర్లు: 1281 అలాగే పట్టభద్రుల ఓటర్ జాబితా వివరాలను తెలియజేస్తూ పోలింగ్ స్టేషన్స్-22,(1)పురుషులు: 8533d2) స్త్రీలు: 3420,3)ట్రాన్స్ జెండర్స్-00,మొత్తం- 11953,ఉపాధ్యాయ, మరియు పట్టభద్రుల ఓటర్ జాబితా పూర్తి వివరాలను తెలియజేయడం జరిగింది.

## ప్రజావాణిలో వచ్చినదరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

### : జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి



మిగతా 4లో

### ప్రజల నుండి ప్రజావాణి కార్యక్రమానికి విశేష స్పందన : జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



సంగారెడ్డి మేజర్ న్యూస్ : జిల్లాలో ప్రజల నుండి ప్రజావాణి కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తున్నదని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 72 మంది తమ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తులు సమర్పించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యల్ని ప్రభావవంతంగా పరిష్కరించటమే ప్రభుత్వ అధికారుల ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజలకు సకాలంలో న్యాయం పొందేందుకు ఈ కార్యక్రమం మంచి వేదికగా మారిందని పేర్కొన్నారు. అందిన దరఖాస్తులన్నింటినీ తక్షణమే పరిశీలించి, సంబంధిత అధికారులు సత్వర పరిష్కారం అందించవలసిందిగా సూచించారు. ప్రజల న్యాయమైన అభ్యర్థనలు, ప్రభుత్వ పరిపాలనలో మరింత పారదర్శకత తీసుకురావడంలో ప్రజావాణి కీలకమని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. ఈ రోజు కార్యక్రమంలో అందిన దరఖాస్తుల సంఖ్య 72 కాగా, వాటిలో రెవిన్యూ శాఖ : 24, సర్వే, ల్యాండ్ రికార్డు : 09, పంచాయతీ రాజ్ శాఖ : 09, డిఆర్డిఓ (గ్రామీణ అభివృద్ధి) : 07, మునిసిపల్ : 04, వివిధ సంక్షేమ శాఖలు : 09, ఇతర శాఖలు :10 దరఖాస్తులు వచ్చాయని పేర్కొన్నారు. ప్రజల ప్రధాన సమస్యల పై అధికారులు దృష్టి సారించి సమస్యల పరిష్కార ప్రక్రియను వేగవంతం చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సిబ్బంది ప్రజల వినతుల స్వీకరణ, సమస్యల నమోదు ప్రక్రియను సజావుగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, డి.ఆర్.ఓ పద్మజ రాణి, ఆర్.డి.ఓ రవీందర్ రెడ్డి, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని ప్రజావాణిలో అదనపు కలెక్టర్ కు వినతి పత్రం



సంగారెడ్డి మేజర్ న్యూస్ : కొల్లూరులోని కేసీఆర్ నగర్ ఫేజ్ 2 అసోసియేషన్ ఆధ్వర్యంలో అక్కడి ప్రజల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టరేట్ ప్రజావాణి లో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ కు వినతి పత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో కెసిఆర్ నగర్ ఫేజ్ 2 అసోసియేషన్ సభ్యులు షేక్ అబ్దుల్ రషీద్, ఖాజా హుస్సేన్, సిరాజ్, మహమ్మద్ అజర్, అక్రం, కోటేష్, రాజేందర్, శ్రీనివాస్, వెంకటేష్ రెడ్డి, అబ్దుల్ రహీం, శివ, జిలాని, ఆనంద్, కలీం, తౌఫిక్, గౌస్ రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

## తస్మాత్ జాగ్రత్త.....మీద మెరుగులు లోన పురుగులు

### - విలేకరులపై విరుచుకుపడ్డ సిబ్బంది - అలాగే ఉంటాయి ఏం చేయమంటారు






మిగతా 4లో

## తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన బాల బ్రహ్మచార్యులు

**– సన్మానించిన కుకునూరుపల్లి విశ్వకర్మ సంఘం సభ్యులు**

కుకునూరుపల్లి,మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ మాతృ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా కుకూనూరుపల్లి మండల విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం సభ్యులు భాలబ్రహ్మము ను సోమవారం ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు మాట్లాడుతూ, మాసంఘము సభ్యునికి రాష్ట్రస్థాయి కార్యదర్శిగా రావడం ఎంతో సంతోషంగా ఉన్నది. కొనియాడారు. రాష్ట్ర సంఘానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు నరసింహచారి, ఉమ్మడి కొండపాక మండల అధ్యక్షుడు సుదర్శనచారి, నరసింహచారి, లక్ష్మణాచారి, ఆంజనేయులుచారి, సంతోష్ చారి, శ్రీనివాస్ చారి, వెంకటేశంచారి,



రామదాసుచారి, రాజుచారి, శ్రీనివాస్ చారి,సంఘు సభ్యులు పాల్గొనడం జరిగింది.

## న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలి
## ట్రస్మా రాష్ట్ర చీఫ్ అడ్వైజర్, ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: సమగ్ర శిక్షాలో పని చేస్తున్న ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని ట్రస్మా రాష్ట్ర చీఫ్ అడ్వైజర్ , ఉమ్మడిఆదిలాబాద్,కరీంనగర్,నిజామాబాద్, మెదక్ పట్టబద్రుల ఎంఎల్సి అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత21 రోజులుగా సిద్ధిపేట కలెక్టరేట్ ఎదుట సమగ్ర శిక్షా ఉద్యోగులు చేస్తున్న సమ్మెకు సోమవారం సాంఘిభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 21 రోజుల నుండి సమ్మె చేస్తుంటే వారి పట్ల ఎలాంటి కనికరం చూపకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వ మొండి వైఖరిని అయన తీవ్రంగా విమర్శించారు, గత ఏడాది సమగ్ర శిక్షా ఉద్యోగులు సమ్మెను వరంగల్ లో అప్పటి టిపిసిసి అధ్యక్షులు, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ బిఅర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించండి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే మిమ్మల్ని సచివాలయంకు పిలిచి చాయ్ తగిన సమయంలోనే డిమాండ్లను నెరవేర్చుతమని అన్నారు, కానీ అధికారంలోకి వచ్చి ఏడాది గడచిన వారి సమస్యలను పట్టించుకోక పోవడం శోచనీయం అని అన్నారు,సమగ్ర శిక్షా ఉద్యోగుల సమ్మెకు రాష్ట్ర ప్రయివేటు పాఠశాలల యాజమాన్యం నుండి కూడా మద్దతు తెలపడం జరుగుతుంది అని అవసరమైతే రాష్ట్ర వ్యాప్తంగా ఒక్క రోజు పాఠశాలలు బంద్ చేసి నిరసన తెలియజేస్తామని అన్నారు, సమగ్ర శిక్షా ఉద్యోగులు కలెక్టరేట్ ముందు మధ్యాహ్న టిఫిన్ బాక్స్ లతో భోజనం చేస్తూ నిరసన తెలపటం జరిగింది. ఈ సమ్మెకు %=ఖ్రూ% రాష్ట్ర ప్రధాన కార్యదర్శి క్రాంతి కృష్ణ , జిల్లా ప్రధాన కార్యదర్శి జెండ్ల లింగం . జిల్లా కోశాధికారి నసీరుద్దీన్ గారు శిబిరం వద్దకు వచ్చి నిరవధిక సమ్మెకు సంఘీ భావం తెలపటం జరిగింది,కార్యక్రమంలో ట్రస్మా జిల్లా మాజీ అధ్యక్షులు సుభాష్ , ట్రస్మా నాయకులు మిద్దెల యాదగిరి, జాలిగాం బాలకిషన్,జిల్లా ప్రధాన కార్యదర్శి




డ్యాగ నవీన్ కుమార్ రాష్ట్ర నాయకులు సురేందర్, కృష్ణవేణి, కోశాధికారి సోప్పరి కరుణాకర్ మహిళా అధ్యక్షురాలు వరలక్ష్మి జిల్లా సభ్యులు శేఖర్,కనకరాజు, మహేష్, బాలకిషన్, రాజు . అన్ని మండలాల కేజీబివి ఎస్వోలు,టీచింగ్ స్టాఫ్ నాన్ టీచింగ్ స్టాపు,వివిధ రకల సమగ్ర శిక్షా ఉద్యోగులు పాల్గొన్నారు.

## సమాజంలో గురువుల స్థానం గొప్పది : ఎమ్మెల్సీ కూర రఘోత్తమ రెడ్డి

నంగునూర్ మేజర్ న్యూస్: సమాజంలో గురువుల స్థానం గొప్పదని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తమ రెడ్డి అన్నారు. నంగునూరు మండలం గట్ల మల్యాల ఉన్నత పాఠశాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు వ్యాసభట్టు దయానంద రాజు ఉద్యోగ విరమణ వీడ్కోలు సమావేశం సోమవారం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాదాసు రమేశ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి కూర రఘోత్తమ రెడ్డి, మండల విద్యాధికారి తగిరెడ్డి దేశిరెడ్డి, నంగునూరు ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు గొట్టిపర్తి రామస్వామి గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రఘోత్తమ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులకు తరగని ఆస్తి తమ విద్యార్థులే అని చెప్పారు. దయానంద రాజు తన ఉద్యోగ జీవితంలో అనేక మంది విద్యార్థులను తీర్చిదిద్దారు అని చెప్పారు. డబ్బు కంటే మంచికి, మానవత్వానికి, విధి నిర్వహణకే ప్రాధాన్యతను ఇచ్చిన దయానంద రాజు జీవితం భావి ఉపాధ్యాయులకు, విద్యార్థులకు ఆదర్శం కావాలి అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్లు సరోజిని, రాణి, మాజీ సర్పంచ్ తిప్పని రమేశ్, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షురాలు కర్ణకంటి



రేణుక, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వీరారెడ్డి, విశ్రాంత గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు అశోక్ రాజు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పంతం వెంకట రాజం, పార్థసారథి, రామస్వామి, హరికృష్ణ, జైపాల్ యాదవ్, బట్ట బాలకిషన్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.



## బొబ్బాయిపల్లి గ్రామలో ధర్మరెడ్డి చెరువు అక్రమనకు
## గురవుతుందని ప్రజావాణిలో ఫిర్యాదు

కుకునూరుపల్లి,మేజర్ న్యూస్: మండల పరిధిలో బొబ్బాయిపల్లి గ్రామంలోని ధర్మరెడ్డి చెరువు అక్రమనకు గురవుతుందని దీనిపై చర్యలు తీసుకోవాలని సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణిలో కలెక్టర్ ఎం.మను చౌదరికి ఫిర్యాదు చేసిన పలువురు గ్రామస్తులు ఈసందర్భంగా వారు ఫిర్యాదు, పేర్కొంటూ గ్రామంలోని ధర్మరెడ్డి చెరువు శిఖం ఆక్రమణకు గురవుతుందంటూ బొప్పాయిపల్లి గ్రామానికి చెందిన పలువురు ప్రజావాణిలో కలెక్టర్ మను చౌదరికి ఫిర్యాదు చేశారు. దీంతో కలెక్టర్ స్పందిస్తూ ఎమ్మార్వో కి ఫోన్ చేసి దీనిపై దర్యాప్తు చేయాలని ఆదేశించారని ఫిర్యాదుదారులు తెలిపారు.

## రాంపూర్ లో పౌర హక్కుల దినోత్సవం



రామాయంపేట మేజర్ న్యూస్: నిజాంపేట మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో సోమవారం ఆర్ఐ ఇమాద్, ఎస్ఐ జయపాల్ రెడ్డి,ల ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో కుల వివక్ష లేకుండా చూడాలని. దేవాలయాలలో ప్రవేశం హొటల్ లో రెండు గ్లాసుల పద్ధతి విడనాడాలన్నారు. గ్రామాలలో కుల వివక్ష అంటరానితనం కులం పేరుతో దూషించినట్లయితే అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. అనంతరం సైబర్ నేరాలపై ఏ ఎస్ఐ గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కో ఆప్షన్ గౌస్, డిపిఎఫ్ నాయకులు దుబాషి సంజీవ్, జిల్లా లక్ష్మణ్ గౌడ్, అంజా గౌడ్ ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. పౌరహక్కుల దినోత్సవం.

### జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్ర ప్రతిభ పరీక్ష



రామాయంపేట మేజర్ న్యూస్: నిజాంపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలలో సోమవారం మండలంలోని అన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థులకు సాంఘిక శాస్త్ర ప్రతిభ పరీక్షలు నిర్వహించారు. మండల విద్యాధికారి యాదగిరి చేతుల మీదుగా పోటీలను ప్రారంభించామన్నారు. ఈ పోటీలను అన్ని పాఠశాలల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శిఖం భూమిలో అక్రమంగా ఇండ్ల నిర్మాణం

కుకునూరుపల్లి,మేజర్ న్యూస్: కుకునూరుపల్లి మండల పరిధిలోని రామునిపల్లి గ్రామంలో శిఖం భూమి లో ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మిస్తున్న గృహాలను కూల్చివేయడానికి జెసిబి తో ఇరిగేషన్ ఆఫీసర్ ఏఈ శ్రీనివాస్,కుకునూర్ పల్లి మండల ఆర్ఐ సత్యనారాయణ వెళ్లగా గ్రామస్తులు అడ్డుకొని జెసిబికి అడ్డుగా నిలబడ్డారు. పోలీసు చెప్పిన వాహనానికి అడ్డు నిలిచారు. అక్రమంగా నిర్మిస్తున్న నిర్మాణం చేయమని మరల ఎలాంటి నిర్మాణం కొనసాగిన పూర్తిగా కూల్చివేయమని హెచ్చరించిన అధికారులు

### రైతులకు నష్టపరిహారం చెల్లించకుండా టెండర్లు ఎలా పిలుస్తారు
### రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు మల్లేశం



కొండాపూర్ మేజర్ న్యూస్:- రైతుల నుండి భూమి సేకరించి రైతులకు నష్టపరిహారం చెల్లించకుండా టెండర్లు పిలవడం పై త్రిపుల్ ఆర్ ప్రాజెక్టు డైరెక్టర్ కు రైతులు వినతి పత్రాన్ని అందజేశారు కొండాపూర్ మాజీ రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు మల్లేశం మాట్లాడుతూ త్రిబుల్ ఆర్ రోడ్డు నిర్మాణం కోసం రైతుల నుండి భూసేకరణ చేపట్టారు కానీ ఇప్పటివరకు రైతులకు నష్టపరిహారం చెల్లించలేదు నష్టపరిహారం చెల్లించకుండా టెండర్లు పిలవడం సరికాదని వెంటనే రైతులకు నష్టపరిహారం చెల్లించాలని తెలిపారు ప్రాజెక్టు డైరెక్టర్ కు వినతి పత్రం సమర్పించిన వారిలో గిర్మాపూర్ మాజీ సర్పంచ్ జయరాములు. తలారి సేతు. వీర ప్రతాప్ .అశోక్. శంకర్. గొల్ల కృష్ణ . పెద్దాపూర్ గిర్మాపూర్ రైతులు పాల్గొన్నారు

సూర్య
మంగళవారం
31 డిసెంబరు 2024

# పోటీ పరీక్షలు ప్రతిభను వెలికి తీస్తాయి

## : నంగునూరు ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు గొట్టిపర్తి రామస్వామి గౌడ్

మేజర్ న్యూస్,నంగునూర్: పోటీ పరీక్షలు విద్యార్థుల్లోని ప్రతిభను వెలికి తీసి, వారు భవిష్యత్తులో ఉన్నత స్థానానికి ఎదగడానికి దోహదం చేస్తాయని నంగునూరు ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు గొట్టిపర్తి రామస్వామి గౌడ్, అంక్షాపూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగార్జున రెడ్డి అన్నారు. నంగునూరు ఉన్నత పాఠశాలలో సోమవారం సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయ ఫోరం ఆధ్వర్యంలో మండల స్థాయి సాంఘిక శాస్త్ర ప్రతిభా పరీక్షను నిర్వహించారు. ఈ పరీక్షలో మండలంలోని వివిధ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు పాఠశాల స్థాయిలో నిర్వహించిన ప్రతిభా పరీక్షలో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులు ఈ ప్రతిభా పరీక్షకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయుడు గొట్టిపర్తి రామస్వామి గౌడ్, అంక్షాపూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగార్జున రెడ్డిలు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయ ఫోరం మండల అధ్యక్షుడు వై. రాంగోపాల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో రామస్వామి మాట్లాడుతూ విద్యార్థులు కాలంతో పోటీపడి చదివినప్పుడు ఈ పోటీ ప్రపంచం లో నెగ్గుకు రాగలరు అని చెప్పారు. విద్యార్థులు పోటీ పరీక్షలను తరచుగా రాయడం వల్ల సబ్జెక్టు అవగాహన విజ్ఞానం పెరుగుతుంది అన్నారు. పోటీ పరీక్షల్లో జరిగే పొరపాట్లు సరిదిద్దుకుంటూ తమ చదువును మరింత మెరుగు పర్చుకోవాలి అని సూచించారు. ఈ ప్రతిభా పరీక్షలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విభాగములో తెలుగు మాధ్యమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నర్మెటకు చెందిన పి.జస్వంత్, ఎన్. నాగబాబు, జి. శేఖర్ లు మొదటి మూడు



స్థానాలు పొందారు. ఆంగ్ల మాధ్యమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విభాగంలో పి.శ్రీజ (జెడ్పిహెచ్ఎస్ నర్మెట), విజ్ఞాన్ రెడ్డి (జడ్.పి.హెచ్.ఎస్ నంగునూరు), అజయ్ కుమార్ (జెడ్పిహెచ్ఎస్ అంక్షాపూర్) మొదటి మూడు స్థానాలు సాధించారు. ఆదర్శ పాఠశాలలు, గురుకుల పాఠశాలల విభాగంలో అక్కెనపల్లి ఆదర్శం పాఠశాలకు చెందిన ఎండి ఆర్షత్, టి అరుణ్, జీల రక్షిత మొదటి స్థానాలు పొంది జిల్లా స్థాయి ప్రతిభాపరీక్షకు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో నంగునూరు ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు డబ్బుడు రవీందర్ రెడ్డి, గిరి తిరుపతి, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు ధీకొండ గోవర్ధన్, కొత్తపల్లి రవి, ఇందిర తదితరులు.

# అక్రమంగా మట్టి తరలిస్తున్న టిప్పర్లు, జేసీబీ సీజ్

తూప్రాన్, మేజర్ న్యూస్: అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి తరలిస్తున్న రెండు టిప్పర్లు, జెసిబిలను సీజ్ చేసినట్లు తూప్రాన్ ఆర్ఐ ప్రేమ్ కుమార్ తెలిపారు. తూప్రాన్ మండలంలోని ఇస్లాంపూర్ శివారు రామపోగుట్ట సమీపంలో గత కొద్ది రోజులుగా అక్రమార్కులు యదేచ్ఛగా మట్టి దందా నడిపిస్తున్నారు. రాత్రి పగలు తేడా లేకుండా వందలాది ట్రిప్పులతో అసైన్ భూములలో జోరుగా మట్టి తవ్వకాలు సాగిస్తున్నారు. సమాచారం అందుకున్న





రెవెన్యూ పోలీస్ అధికారులు మట్టి తవ్వకాలు సాగిస్తున్న ప్రాంతానికి చేరుకొని ఒక జెసిబి రెండు, టిప్పర్లను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని సీ చేసి పోలీస్ స్టేషన్ తరలించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ విజయలక్ష్మి మాట్లాడుతూ అనుమతులు లేకుండా మట్టి తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో పోలీస్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# సోలార్ పవర్ ప్లాంట్ సెక్యూరిటీ గార్డ్స్ ఉద్యోగులకు కనీస వేతనాలు అమలు చేయాలి

## సిద్దిపేట అసిస్టెంట్ కమిషనర్ అఫ్ లేబర్ ఏ సి ఎల్ శ్రీనివాస్ కు వినతిపత్రం అందజేత

దుబ్బాక అర్బి. సూర్య మేజర్ న్యూస్: దుబ్బాక మండల పరిధిలోని రాజక్కపేట ప్రాంతంలోని క్లీన్ సోలార్ పవర్ చిత్రదుర్గ ప్రయివేట్ లిమిటెడ్ ( ఏహ్ ఎఫ్ ఈ ఎల్ ) లో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డులకు కనీస వేతనాలు అమలు చేయాలని కోరుతూ సీఐటీయూ ఆద్వర్యంలో సిద్ధిపేట అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ ఏ సి ఎల్ శ్రీనివాస్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు.అనంతరం సీఐటీయూ జిల్లా కోశాధికారి జి.భాస్కర్ మాట్లడుతూ గత 7 సంవత్సరాలుగా సోలార్ పవర్ ప్లాంట్ లో సెక్యూరిటీ ఉద్యోగులుగా పని చేస్తున్నారని అన్నారు.ప్రస్తుతం సరస్వతీ సేఫ్ హ్యాండ్స్ ఏజెన్సీ ద్వారా సెక్యూరిటీ ఉద్యోగులకు అతి తక్కువ వేతనాలు చెల్లిస్తూ శ్రమ దోపిడీకి పాల్పడుతున్నారని విమర్శించారు. గత అగ్రిమెంట్ 31జూలై నెలలో ముగిసిందని అగ్రిమెంట్ ముగిసి 5 నెలలు పూర్తవుతున్నా సరస్వతీ సేఫ్ హ్యాండ్స్ ఏజెన్సీ వారు తిరిగి అగ్రిమెంట్ చేయకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపారు.ఈ 5 నెలల కాలంలో పలు దఫాలుగా ఏజెన్సీ వారి దృష్టికి వేతనాలు ఇతర సమస్యల పరిష్కారం కొరకు తీసుకెళ్లినా స్పందించడం లేదని విమర్శించారు.సెక్యూరిటీ గార్డ్స్ సూపర్వైజర్లకు ఉద్యోగానికి సంబంధం లేని అదనపు పనులను చేయిస్తూ యాజమాన్యం వేధింపులకు గురిచేస్తున్నారని,అదనపు పని భారాలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు.ప్రస్తుతం పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు నెలకు రూ.26,000/-లు అమలు చేసి పి.ఎఫ్. ఇ.ఎస్.ఐ., ఉ



ద్యోగ భద్రత, ప్రమాద భీమా సౌకర్యాలను వెంటనే కల్పించాలని ఏజెన్సీ వారిని డిమాండ్ చేశారు. పై సమస్యల పరిష్కారం కోసం మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్. యాజమాన్యంపై కొత్తగా జీ ఓ తీసుకొచ్చి వారి వేతన సమస్యలను పరిష్కారం చేయాలని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి సెక్యూరిటీ గార్డు ల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సోలార్ సెక్యూరిటీ గార్డ్ ఉద్యోగులు ప్రశాంత్ బాబు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సాహభరిత వాతావరణంలో రాష్ట్రస్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు నిర్వహణ



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి...జిల్లా యువజన మరియు క్రీడా శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి సీఎం కప్ సాఫ్ట్ బాల్ క్రీడా పోటీలు మూడవ రోజు ఉత్సాహ భరిత వాతావరణంలో కొనసాగాయి అని జిల్లా య-వజన క్రీడల నిర్వహణ అధికారి నాగరాజు అన్నారు.సోమవారం రాష్ట్రస్థాయి సీఎం కప్ క్రీడా పోటీలకు సంబంధించి జిల్లా క్రీడల నిర్వహణ అధికారి నాగరాజు మాట్లాడుతూ పురుషులకు అవుట్డోర్ స్టేడియంలో మరియు మహిళలకు ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో క్రీడా పోటీలు నిర్వహించడం జరిగిందని అన్నారు.మహిళల విభాగం ఫలితాలు ఈ విధంగా ఉన్నాయి.జగిత్యాలపై నిజామాబాద్ గెలుపు 2. వరంగల్ పై మెదక్ గెలుపు ,3. హైదరాబాద్ పై సిద్దిపేట్ గెలుపు, 4. మహబూబ్నగర్ పై హనుమకొండ గెలుపు, పురుషుల విభాగం ఫలితాలు 1.హనుమకొండ పై మహబూబ్నగర్ గెలుపు,2. రంగారెడ్డి పై నిజామాబాద్ గెలుపు,3. వరంగల్ పై మెదక్ గెలుపు,4. అదిలాబాద్ పై హైదరాబాద్ గెలుపు, సోమవారం మ్యాచులు ముగిసేసరికి పురుషుల విభాగంలో నిజామాబాద్, మెదక్, సిద్దిపేట మరియు హనుమకొండ జిల్లా జట్లు సెమి ఫైనల్ చేరాయి. మహిళల విభాగంలో నిజామాబాద్, మహబూబ్నగర్, మెదక్ మరియు హైదరాబాద్ జిల్లా జట్లు సెమీఫైనల్ చేరాయి.ఈ కార్యక్రమంలో సాఫ్ట్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి శ్యాంసుందర్ శర్మ, పరిశీలకుడు భరత్ కుమార్, పీడీలు శ్రీనివాసరావు, మాధవరెడ్డి, శ్యామ్, రవి, దేవేందర్ రెడ్డి, రాజేందర్, చంద్రమోహన్, అశోక్ గోవర్ధన్ మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో పఠన శక్తి అవగాహన

**విద్యార్థుల్లో పఠనాసక్తి పెంపొందించడం కోసమే పద్య పఠన పోటీలు**

**: మాధవానంద సరస్వతి స్వామి**

**మండల స్థాయిలో అన్ని పాఠశాలల్లో పద్య పఠనం , ఆధ్యాత్మిక అంశాలపై పరీక్ష**

**విజేతలకు ప్రశంసా పత్రాల పంపిణీ**



*విజేతలకు ప్రశంసా పత్రాలు అందజేస్తున్న మాధవానంద స్వామి, దోర్బల ప్రభాకర్ శర్మ కార్యక్రమంలో పాల్గొన్నారు.*

కొల్చారం మేజర్ న్యూస్: విద్యార్థుల్లో పఠనాసక్తి రోజురోజుకు తగ్గిపోతుంది అని రంగంపేట మదనానంద సరస్వతి ఆశ్రమ పీఠాధిపతి మాధవానంద సరస్వతి స్వామి అన్నారు. విద్యార్థులలో పఠనాసక్తి పెంపొందించడం కోసం మండల స్థాయిలో అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు పద్య పఠనం భాగవత రామాయణ ఇతిహాసాల కు సంబంధించిన అంశాలపై పరీక్ష పోటీలు నిర్వహించినట్లు మాధవానంద స్వామి తెలిపారు ఇలాంటి పరీక్షల వల్ల విద్యార్థుల్లో పట్టణ శక్తి పెంపొందడంతోపాటు హిందూ సంస్కృతి సాంప్రదాయాలు పురాణ ఇతిహాసాలపై అవగాహన అవగాహన ఏర్పడుతుందన్నారు. ఇలాంటి కార్యక్రమాల నిర్వహణ వల్ల భవిష్యత్తు తరాలకు మన సంస్కృతి సాంప్రదాయాలు చెప్పిన వారమవుతామన్నారు . అందుకోసమే మండల స్థాయిలో అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు పద్య పఠనము రామాయణ భాగవత ఇతిహాసాలపై స్వల్ప రూప ప్రశ్నలతో పరీక్ష పోటీలు నిర్వహించినట్లు తెలిపారు ఇలాంటి కార్యక్రమాలు ఇకముందు కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు. మండల స్థాయిలో ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు పొందిన విజేతలకు పాఠశాల స్థాయిలో ప్రథమ దితీయ స్థానాలు పొందిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను మాధవానంద స్వామి చేతుల మీదుగా అందజేశారు ఈ కార్యక్రమంలో, నాచారం పీఠాధిపతి మధుసూదనానంద సరస్వతి స్వామి, ప్రముఖ సంస్కృత పండితుడు దోర్బల ప్రభాకర్ శర్మ, కొల్చారం ఎంఈఓ సత్యనారాయణరావు, విశ్రాంత ఉపాధ్యాయులు ప్రభు లింగం తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం
31 డిసెంబరు 2024

# నూతన సంవత్సర వేడుకలు ఆనందోత్సవాలతో జరుపుకోవాలి : సిపి.అనురాధ

- వినోదం విషాదంగా మారకుండా జరుపుకోవాలి
- ప్రభుత్వం విధించిన నియమ నిబంధనలు పాటించాలి
- మద్యం సేవించి అతివేగంగా వాహనాలు నడుపరాదు
- బైకులపై త్రిబుల్ రైడింగ్ చేస్తూ, కేరింతలు కొడుతూ నడుపరాదు
- బైకులను స్నేక్ డ్రైవింగ్ చెస్తూ,తోటి వారికీ ఇబ్బంది చేయరాదు
- అశాంతి వాతావరణం కలిగించాలని చూస్తే కఠిన చర్యలు తప్పవు
- జిల్లా వ్యాప్తంగా డిసెంబర్ 31న విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు
- మైనర్ వాహనాలు నడిపి పట్టుబడితే వారి పైన వారి తల్లిదండ్రుల పైన కేసులు నమోదు చేస్తాం
- గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై తనిఖీలు



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : నూతన సంవత్సరం సందర్భంగా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ అధికారులు ప్రజలకు, పిల్లలకు వారి తల్లిదండ్రులకు సిపి అనురాధ సోమవారం రోజున పత్రికా ప్రకటనలో తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాత్రి రోడ్ల పై కేకులు కట్ చేసినా, డిజే లు పెట్టి డాన్సులు చేసినా, మద్యం సీసాలతో బహిరంగంగా మద్యం సేవించరాదన్నారు. అతి ఉత్సాహం చూపిస్తూ, ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా ప్రవర్తిస్తూ ప్రభుత్వ ఆస్తులను కానీ, ప్రజల ఆస్తులని కానీ, ధ్వంసం చేస్తే వారిపై కేసులు మరియు నష్టపరిహారం పై చర్యలుంటాయన్నారు.నూతన సంత్సర శుభాకాంక్షలు చెప్పే క్రమములో అసభ్య సందేశాలు, అసభ్య ఫోటో లు పంపించిన,అసబ్య ఆడియోలు పంపిస్తే వారిపై చట్ట రీత్యా చర్యలు ఉంటాయన్నారు. ఈ నూతన సంత్సర వేడుకలు ప్రశాంత వాతావరణములో జరుపుకొనుటకు ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో పరిధిలో 31 నాడు వాహన తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు, నిర్వహించడం జరుగుతుందన్నారు. పిల్లలతో సంయుక్తముగా కుటుంబ సమేతముగా ఇళ్లలోనే వేడుక జరుపుకోవాలని తల్లి దండ్రుల కు సూచించారు.క్షణికా ఆవేశంలో తాత్కాలిగా ఆనందం కోసం చేసిన చర్యల వలన ప్రమాదము జరిగినా కుటుంబంలో తీరని దుఃఖం మిగులుస్తుందన్నారు. ఏదైనా జరగరానిది జరిగితే పిల్లల భవిష్యత్తు నాశనం అవుతుందనే విషయాన్ని గమనించాలన్నారు.మైనర్ పిల్లలకు ఎట్టి పరిస్థితుల్లో వాహనాలు ఇవ్వరాదన్నారు. ఒకరోజు ఆనందానికి భవిష్యత్తు అందాకారం చేసుకోవద్దన్నారు.వేడుకలు ప్రశాంతంగా జరగడానికి ప్రజలందరూ సహకరించాలన్నారు. న్యూ ఇయర్ వేడుకల్లో డీజేలు నిషేధించడం జరిగిందన్నారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే సిజ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కేసులు నమోదు చేసి చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. కమిషనరేట్ పరిధిలో 31 నాడు విస్తృతంగా వాహనాల తనిఖీ నిర్వహించి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ చేయడం జరుగుతుందన్నారు. సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రభుత్వ ఉత్తర్వులను అతిక్రమించేవారిని గుర్తించేందుకుగాను ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పాటు చేయడంతో పాటు, ప్రధాన రోడ్డు మార్గాలు మరియు ఇతర రోడ్డు మార్గాలపై పోలీస్ బృందాలచే ప్రత్యేక తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

# బాలవిహార్ చిల్డ్రన్ పార్క్ పనులను పరిశీలించిన కార్పొరేటర్ పుష్ప నగేష్



రామచంద్రపురం మేజర్ న్యూస్ : రామచంద్రపురం డివిజన్ శ్రీనివాస్ నగర్ కాలనీ సండే మార్కెట్ లో ఉన్న బాలవిహార్ పార్క్ లో చివరి దశలో ఉన్న పార్క్ పనులను నూతనంగా వచ్చిన ఇంజనీరింగ్ ఏఈ ఫైజెన్,ఎలక్ట్రికల్ డీఈ లక్ష్మి ప్రియా గార్లతో కలిసి పార్క్ లో పర్యటించిన స్థానిక రామచంద్రపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ గారు.గాజెబో కట్టడం పూర్తి అయింది కావున గాజెబో చుట్టూ గ్రానైట్,పైన రూఫ్ టైల్స్ వేసి,పార్క్ ముఖద్వారంలో నూతన గేట్,రివాల్వింగ్ గేట్,పార్క్ కమాన్,గాంధీ విగ్రహం చుట్టూ స్టీల్



గ్రిల్,స్టెప్స్,ప్లే ఆపరేటర్స్ స్థలంలో చుట్టూ గ్రానైట్,సాండ్ త్వరగా పూర్తి చేస్తే హార్టికల్చర్ డిపార్ట్మెంట్ కి అందచేస్తే గ్రీనరీ ప్రారంభం అవుతుంది అని కార్పొరేటర్ గారు అధికారులకు ఆదేశించారు.అలాగే ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ అధికారులతో పార్క్ చుట్టూ మోడల్ లైటింగ్ వెయ్యడానికి నూతన ప్రతిపాదన చెయ్యాలి అని జెడ్సి గారితో కలిసి మంజూరు చేయిస్తాం అని అధికారులకు తెలిపి,ఎన్ని పోల్స్ అవసరంహో పర్యటించడం జరిగింది.ఎక్కడ లేని విదంగా బాలవిహార్ పార్క్ ను తీర్చిదిద్దుతాం అని కార్పొరేటర్ గారు తెలిపారు.అలాగే పార్క్ లో ఉన్న చెత్తను జిహెచ్ఎంసి శానిటేషన్ సిబ్బందితో దగ్గర ఉండి తొలగింప చేసిన కార్పొరేటర్.వారితో కాంగ్రెస్ నాయకులూ కావలి నగేష్,ఐలాపూర్ ఐలేష్,ఎల్వర్తి మల్లేశం,శాంతమ్మ,సీఎం మల్లేష్, సుంకు స్వామి,రఫీ,బైకన్ నవీన్ యాదవ్,రవి,నాగభూషణం,బికె శ్రీనివాస్,రమేష్,ఎర్ర హన్మంతు,వీరేశం,అశ్విని,విజయలక్ష్మి,ఈర్ల మహేష్,ఖాజా తదితరులు.

# ఆవిష్కరణ, నైపుణ్యాభివృద్ధి ప్రోత్సాహం కోసం గీతం అవగాహన

## చెన్నా డిజిటల్ సొల్యూషన్స్, స్ట్రక్చరల్ సొల్యూషన్స్, ఇంక్లైన్ ఇన్వెన్షన్స్ తో విడివిడిగా ఒప్పందాలు




పటాన్ చెరు మేజర్ న్యూస్...గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం విద్యార్థుల నైపుణ్యాలను పెంపొందించి, ఆవిష్కరణలను ప్రోత్సహించి, భవిష్యత్ నాయకులుగా, వ్యవస్థాపకులుగా వారు ఎదగడానికి మార్గం సుగమం చేసేలా ఇటీవల మూడు కీలకమైన అవగాహనా ఒప్పందాలను విడివిడిగా చేసుకుంది. చెన్నా డిజిటల్ సొల్యూషన్స్ (సీడీఎస్), స్ట్రక్చరల్ సొల్యూషన్స్ (ఎస్ఎస్), ఇంక్లైన్ ఇన్వెన్షన్స్ (ఐఐ)లతో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కుదుర్చుకుంది. పరిశ్రమలో విశ్వవిద్యాలయ సంబంధాలను మరింత బలోపేతం చేయడం లక్ష్యంగా ఈ ఎంవోయూలపై సంతకం చేసింది. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేయడం, ఆవిష్కరణలను ప్రోత్సహించడం, విద్యార్థులకు ఇంటర్న్ షిప్, ప్లేస్ మెంట్ అవకాశాలను అందించడంపై సీడీఎస్ తో కుదుర్చుకున్న అవగాహనా ఒప్పందం దృష్టి పెడుతుంది. పరిశ్రమ అవసరాలకు తగ్గట్టుగా నైపుణ్యాలను మెరుగుపరచి, వారిని ఆయా రంగాలకు తగ్గ నిపుణులుగా తీర్చిదిద్దడానికి స్ట్రక్చరల్ సొల్యూషన్స్ తోడ్పడుతుంది. గీతంలో సిలికార్ కోర్ ఏఐ ఆర్ అండ్ డీ కేంద్రాన్ని ఇంక్లైన్ ఇన్వెన్షన్స్ ఏర్పాటు చేస్తుంది. ఇది సిస్టమ్-ఆన్-చిప్ (ఎస్ఓసీ) ప్లాట్ ఫారమ్ లలో కృత్రిమ మేథతో నడిచే వీడియో అనలిటిక్స్, ప్రసార పరిష్కారాలలో ప్రత్యేకత కలిగి ఉంది.మూడేళ్ల పాటు అమలులో ఉండే ఈ ఒప్పందాలపై గీతం రిజిస్ట్రార్ డాక్టర్ డి.గుణశేఖరన్, సీడీఎస్ ఎండీ డి.సత్యనారాయణ చెన్నప్రగడ, ఎస్ఎస్ ఎండీ ఈ.ద్వారకానాథ్, ఐఐ సహ-వ్యవస్థాపకుడు, సీటీవో డాక్టర్ బి.ప్రదీప్ కుమార్ సంతకాలు చేశారు. గీతం ప్రతినిధులు డాక్టర్ దివ్య కీర్తి గుప్తా,



ఫకృద్దీన్ షేక్, దామోదర్ తదితరులు ఈ అవగాహనా ఒప్పందం కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ భాగస్వామ్యాలు విద్య, పరిశ్రమల మధ్య అంతరాన్ని తగ్గించడంలో ముఖ్యమైన దశను సూచిస్తున్నాయని, పరిశ్రమ ప్రముఖులతో కలిసి పనిచేయడం ద్వారా గీతం విద్యార్థులకు అవసరమైన నైపుణ్యాలు, వాస్తవ ప్రపంచ అనుభవంతో సన్నద్ధం చేయాలని తాము లక్ష్యంగా పెట్టుకున్నట్టు రిజిస్ట్రార్ డాక్టర్ గుణశేఖరన్ పేర్కొన్నారు.ఆవిష్కరణ, వ్యవస్థాపకత, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా సన్నద్ధం చేయడం కోసం ఈ అవగాహనా ఒప్పందాలు ఉపకరిస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తపరిచారు.

# రాష్ట్ర యోగ పోటీలకు జిల్లా జట్టు



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: హైదరాబాదులోని సరూర్నగర్ లో ఈనెల 31 నుంచి జనవరి 2 వరకు జరిగే రాష్ట్ర స్థాయి యోగా పోటీలకు సిద్దిపేట జిల్లా జట్టు సోమవారం తరలి వెళ్ళింది. సరూర్నగర్ స్టేడియంలో జరిగే రాష్ట్ర యోగ పోటీల్లో తెలంగాణ జిల్లాల యోగా క్రీడాకారులు వివిధ విభాగాల్లో పోటీల్లో పాల్గొంటారు. సబ్ జూనియర్ మరియు సీనియర్ విభాగంలో ట్రెడిషనల్ యోగాసన ఆర్టిస్ట్ యోగాసన మరియు రిథమిక యోగాసన పోటీలు జరగనున్నాయి. సిద్దిపేట జిల్లా జట్టుకు కోచ్ మేనేజర్లుగా ఫిజికల్ డైరెక్టర్లు కవిత , రాధిక మరియు ప్రవీణ్ వ్యవహరించరన్నారు. ఈ క్రమంలో సిద్దిపేట నుంచి సోమవారం వెళ్లిన జిల్లా జట్టుకు సిద్దిపేట జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు తోట అశోక్ , యోగా శిక్షకులు తోట సంధ్య , పల్లె సురేష్ లు వీడ్కోలు పలికారు. రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి పథకాలతో తిరిగి రావాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

# దూల్మిట్టలో ట్రాక్టర్ బ్యాటరీ చోరీ



మద్దూర్/ దూల్మిట్ట,మేజర్ న్యూస్: దూల్మిట్ట మండల కేంద్రానికి చెందిన దుబ్బుడు భూపాల్ రెడ్డి అనే రైతు యొక్క జాన్ డియర్ ట్రాక్టర్ యొక్క బ్యాటరీ చోరీకి గురైన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. సందర్భంగా బాధితులు తెలిపిన వివరాల ప్రకారం తాను ఆదివారం రోజు వ్యవసాయ పనులు ముగించుకొని తన వ్యవసాయ బావి వద్ద ఆదివారం ట్రాక్టర్ ను నిలిపి వచ్చి సోమవారం ఉదయం వెళ్లి చూసేసరికి ట్రాక్టర్ ముందు భాగం ధ్వంసమై కనిపించినట్లు తెలిపారు. దీంతో ట్రాక్టర్ దగ్గరికి వెళ్లి చూసేసరికి ట్రాక్టర్ కు బిగించిన బ్యాటరీ చోరీకి గురైనట్లు తెలిపారు. దీంతో సుమారు తనకు 6000 నుంచి పదివేల రూపాయలకు నష్టం వాటిల్లిందని సోమవారం స్థానిక మద్దూర్ పోలీస్ స్టేషన్కు వెళ్లి ఫిర్యాదు చేసినట్లు బాధితుడు భూపాల్ రెడ్డి తెలిపారు. చోరీకి పాల్పడిన బ్యాటరీ దొంగలను గుర్తించి తమకు న్యాయం చేయాలని కోరారు.

# హెూరాహెూరీగా సాగిన కుస్తీ పోటీలు



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండలంలోని హస్నాబాద్ గ్రామంలో గత 5రోజుల నుండి జరుగుతున్న శ్రీశ్రీశ్రీ హాజరత్ శంశర్ తబ్రెశ్ హుర్స్ ఉత్సవాలలో భాగంగా చివరి రోజైన సోమవారం నాడు కుస్తీ పోటీలతో ముగిసింది.కుస్తీ పోటీలలో భాగంగా చివరి కుస్తీలో గెలిచిన మల్ల యోధులకు నగదును మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బహుకరించడం జరిగింది. ఈ యొక్క కుస్తీ పోటీలలో పాల్గొనడానికి కర్ణాటక, మహారాష్ట్రల నుండి మల్లాయోధులు పాల్గొని వారి వారి ప్రతిభ కనబరిచారు నిర్వాహకులు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏడాకుల పల్లి మోహన్ తెలిపారు.ఈ యొక్క ఉర్సు ఉత్సవాలకు చుట్టు పక్కల గ్రామాలనుండి ప్రజలు భారీగా తరలి వచ్చారని అన్నారు .ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ గొల్ల అంజయ్య, రాయికోడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ మంతూరి సుధాకర్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలాజీ నర్సిములు,, సీఐ హనుమంతు ఎస్సై నారాయణ,మరియు సీనియర్ నాయకులు బస్వారాజ్ పాటిల్, మాజీ డిసిఎంఎస్ చైర్మన్ సిద్దన్న పాటిల్, మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అవుసలి ప్రభాకర్,గ్రామ మాజీ ఎంపిటీసి గంజి విట్టల్,సీనియర్ నాయకులు మహమ్మద్ రఫిక్,సుల్తాన్,మాజీ సర్పంచ్ కేదార్నాథ్ పాటిల్,సీనియర్ నాయకులు రాజు కుర్మ, మహంకాళి,ఆకుల రవీందర్,ముదేల్ల విట్టల్ పాల్గొని విజేతకు బహుమతి అందజేశారు .

# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి
## : జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం లోని సమావేశ మందిరంలో సోమవారం రోజున నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన బాదితుల దరఖాస్తులను జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ తో కలిసి జిల్లా కలెక్టర్ వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజలు తమ సమస్యలు పరిష్కారం అవుతాయని నమ్మకంతో ప్రజావాణి కార్యక్రమానికి వచ్చేసి అందజేసిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హతల మేరకు వెంటనే పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో పరిష్కారం కోసం విచ్చేసిన ప్రజల నుండి మొత్తం 49 దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. ప్రజావాణి అనంతరం 31 వ బాలల జాతీయ సైన్స్ కాంగ్రెస్ లో జాతీయ స్థాయికి ఎన్నికైన మర్కుక్ మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ధామరకుంట గ్రామానికి చెందిన విద్యార్థులు ఆశ్వంత్ మరియు కార్తీక్ చారి 31 వ బాలల సైన్స్ కాంగ్రెస్ లో పాల్గొనడానికి మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని భోపాల్లో జరిగే సైన్స్ కాంగ్రెస్ లో పాల్గొంటారు. యశ్వంత్ మరియు కార్తిక చారి నీ జిల్లా కలెక్టర్ అభినందించారు. విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టు విషయాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ప్రాజెక్టు గురించి చెబుతూ శీతల పానీయాల డబ్బాల నుండి తీసినటువంటి సన్నటి దారాన్ని వ్యవసాయ క్షేత్రాలకు పెన్సింగ్ చేసుకోవడానికి అదేవిధంగా గృహపకరణాలు మంచాలు, కుర్చీలు, ఫ్రీ గార్డ్స్ అదేవిధంగా శుభ్రం చేసే పరికరాలను తయారు చేయడానికి ఉపయోగించుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగ రాజమ్మ, డిఆర్డిఏ పిడి జయదేవ్ ఆర్యా మరియు ఇతర శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తస్మాత్ జాగ్రత్త.....మీద మెరుగులు లోన పురుగులు

**- విలేకరులపై విరుచుకుపడ్డ సిబ్బంది - అలాగే ఉంటాయి ఏం చేయమంటారు**

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: జిల్లా కేంద్రంలోని నర్సాపూర్ చౌరస్తాలో ఇటీవల ప్రారంభమైన నేషనల్ మార్ట్ లోని కిరాణా సామాగ్రి మీద మెరుగులు లోన పురుగులు అన్న సామెతను వాస్తవం చేసిన సంఘటన సోమవారం రోజున వెలుగులోకి వచ్చింది.మేజర్ న్యూస్ ప్రతినిధి మార్ట్ లో పలు సామాగ్రిని పరిశీలించగా పల్లీల ప్యాకెట్ లో లుకలుకలుగా తిరుగుతున్న పురుగును మార్ట్ యాజమాన్యం దృష్టికి తీసుకొని వెళ్ళగా మీరెవరు అవును ఉన్నాయి ఏం చేయమంటారు అంటూ నిర్లక్ష్యంగా చెప్తూ విషయాన్ని



దాటవేశారు. విలేకరులు ఐతే ఏమిటి అంటూ బుకాయించారు. అసహనం వ్యక్తం చేస్తూ మీడియా ప్రతినిది అని చెప్పినా ఓ దశలో విరుచుకుపడ్డారు. ఫుడ్ ఇన్స్పెక్టర్ వివరణఃజరిగిన విషయాన్ని ఫుడ్ ఇన్స్పెక్టర్ ను చరవాణి ద్వారా వివరణ కోరగా తగు చర్యలు తీసుకుంటానని చెప్పారు.






# ప్రజావాణికి 72 దరఖాస్తులు

సంగారెడ్డి, మేటర్ న్యూస్ ప్రతినిధి: జిల్లాలో ప్రజల నుండి ప్రజావాణి కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తున్నదని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 72 మంది తమ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తులు సమర్పించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల సమస్యల్ని ప్రభావవంతంగా పరిష్కరించటమే ప్రభుత్వ అధికారుల ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజలకు సకాలంలో న్యాయం పొందేందుకు ఈ కార్యక్రమం మంచి వేదికగా మారిందని పేర్కొన్నారు. అందిన దరఖాస్తులన్నింటినీ తక్షణమే పరిశీలించి, సంబంధిత అధికారులు సత్వర పరిష్కారం అందించవలసిందిగా సూచించారు. ప్రజల న్యాయమైన అభ్యర్థనలు, ప్రభుత్వ పరిపాలనలో మరింత పారదర్శకత తీసుకురావడంలో ప్రజావాణి కీలకమని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. ఈ రోజు కార్యక్రమంలో అందిన దరఖాస్తుల సంఖ్య 72 కాగా, వాటి లో రెవిన్యూ శాఖ: 24,సర్వే మరియు ల్యాండ్ రికార్డు: 09,పంచాయతీ రాజ్ శాఖ: 09,డిఆర్డిఓ (గ్రామీణ అభివృద్ధి): 07,మునిసిపల్: 04, వివిధ సంక్షేమ శాఖలు: 09,ఇతర



శాఖలు:10 దరఖాస్తుల స్వరూపం అందాయని పేర్కొన్నారు. ప్రజల ప్రధాన సమస్యల పై అధికారులు దృష్టి సారించి సమస్యల పరిష్కార ప్రక్రియను వేగవంతం చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సిబ్బంది ప్రజల వినతుల స్వీకరణ, సమస్యల నమోదు ప్రక్రియను సజావుగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, డి.ఆర్.ఓ పద్మజ రాణి, ఆర్.డి.ఓ రవీందర్ రెడ్డి, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఫోటోగ్రాఫర్ల జిల్లా అధ్యక్షుడిగా కంచి ఆనంద్

కొల్చారం మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో ఫోటోగ్రాఫర్ల సంక్షేమ సంగం గురించి నిర్వహించిన జిల్లా ఫోటోగ్రాఫర్ల అధ్యక్ష ఎన్నిక సోమవారం మెదక్ లోని వెంకటేశ్వర గార్డెన్ లో నిర్వహించారు మెదక్ జిల్లాలోని అన్ని మండలాల్లో ఉన్నటువంటి ఫోటో అండ్ వీడియోగ్రాఫర్లు తమ ఓట్లు వేసి అధ్యక్షుని ఎన్నుకోవడం జరిగింది మెదక్ జిల్లాలో మొత్తం ఫోటో వీడియో గ్రాఫర్లు 386 ఓట్లు ఉండగా 339 మంది ఓటుని వినియోగించుకున్నారు. ఈ ఎన్నికలో ఇద్దరు పోటీ లో ఉండగా కంచి ఆనంద్ 15 ఓట్లతో మెదక్ జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ల అధ్యక్షునిగా ఎన్నికయ్యారు.



## ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి
### అదనపు కలెక్టర్ నగేష్





మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి...ప్రజావాణిలో వివిధ సమస్యలతో వచ్చే ప్రజల అర్జీలను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ నగేష్ అధికారులను ఆదేశించారు.సోమవారం, జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మె-యిన్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన ప్రజావాణిలో సంబంధిత అధికారులతో కలిసి అదనపు కలెక్టర్ ఫిర్యాదులను స్వీకరించి, పరిశీలించారు.ఈ సందర్భంగా (72) అర్జీలను అదనపు కలెక్టర్ స్వీకరించారు. వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు కేటాయిస్తూ, ప్రజా సమస్యలపై తగిన చర్యలు తీసుకొని, త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేయాలని అధికారులకు సూచించారుధరణి -18, పింఛన్లు-04, ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులు-18, రుణమాఫీ 07- ఇతర సమస్యలు 25 దరఖాస్తులు వచ్చాయని తెలిపారుఈ కార్యక్రమంలో డిఆర్ఓ భుజంగరావు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భగవంతునికి మించిన భాగ్యం ప్రపంచంలో మరొకటి లేదు

**-రామకోటి సంస్థ ఆధ్వర్యంలో పుల్లూరు త్రికుటేశ్వర దేవాలయంలో శ్రీ రామ, శివ లిఖిత యజ్ఞం**

**-భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు**



సిద్దిపేట రూరల్,మేజర్ న్యూస్:భగవంతునికి మించిన భాగ్యం ప్రపంచంలో మరొకటి లేదని శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు అన్నారు. సోమవారం మండల పరిధిలోని పుల్లూరు గ్రామంలోని బండ మీద ఉన్న త్రికుటేశ్వర దేవాలయంలో శ్రీ రామ, శివ లిఖిత మహాయజ్ఞం ను ఆయన ఆధ్వర్యంలో నిర్వహించగా, దాదాపు 100 కి పైగా భక్తులు పాల్గొని రామ, శివ నామాలను



లిఖించి, అక్కడే రామకోటి రామరాజు కు అందజేశారు. ఈ సందర్భంగా రామకోటి రామరాజు మహా శివునికి ప్రత్యేక పూజలు చేసి 3గంటల పాటు భక్తులచే భజన చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భగవంతుని సేవకు మించిన భాగ్యం మరొకటి లేదన్నారు. శృంగేరి పీఠం వారు ఈ మహాయజ్ఞం చేపట్టగా రామకోటి భక్త సమాజం ఆధ్వర్యంలో జిల్లాలో కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాకులు కర్ణాల బాలకృష్ణ,ఒగ్గు లచ్చయ్య, పతెం బాలయ్య,శ్రీధర్, రామగాళ్ల ప్రసాద్, గొడుగు స్వప్న, బాలమణి, బుధవ్వ, సీతారామ సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లు పూర్తి చేయడంలో విపరీతమైన జాప్యం

**- పాఠశాల విద్యార్థుల నిరసన - త్వరగా రోడ్డు పనులు చేపట్టాలి**

రామచంద్రాపురం మేజర్ న్యూస్ :రామచంద్రాపురం మండలం తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఉస్మాన్నగర్లో పాఠశాలకు వెళ్లే వివిధ వర్గాల విద్యార్థులు ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన చేపట్టారు. వట్టినాగులపల్లి నుంచి ఉస్మాన్నగర్ను కలిపే మిస్సింగ్ లింక్ రోడ్డు నంబర్ 152ను పూర్తి చేయాలని ప్రభుత్వ అధికారులను డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. మూడేళ్లు గడిచినా ఈ రోడ్డు పూర్తయి నేటికీ వెలుగు చూడలేదు. ఈ రహదారి దుస్థితి గుంతలతో అధ్వాన్నంగా ఉందని అన్నారు. ఉస్మాన్నగర్ నుండి పిల్లలను తీసుకువెళ్లే పాఠశాల బస్సుల సంఖ్యకు పీడకలగా మారింది. ముప్పా ఇంద్రప్రస్థ, శాంతియా తదితర కాలనీలకు చెందిన 60 మందికి పైగా పాఠశాలలకు వెళ్లే చిన్నారులు ప్లకార్డులు పట్టుకుని రోడ్లపైకి వచ్చారు. అసంపూర్తిగా ఉన్న రోడ్ల దుస్థితికి వ్యతిరేకంగా వారు తమ స్వరం పెంచారు. చిన్నారులు చేసిన ఈ కవాతు బాటసారులను ఆకట్టుకుంది. లింక్ రోడ్ నెం.152 అసంపూర్తిగా ఉండడంపై వారు తమ వేదనను వ్యక్తం చేశారు. పాఠశాలకు వెళ్లే పిల్లలకు సాంక్టియా విలాస్ నుండి ఉస్మాన్నగర్లోని బ్లూ బ్లాక్ స్కూల్ వరకు ప్రయాణాన్ని అందించే మరో రహదారి కూడా పూర్తి కావాలని తెలిపారు. పటాన్చెరు




ఎమ్మెల్యే గూడెం మహిపాల్రెడ్డి అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఈ రహదారికి శంకుస్థాపన చేసినా ఆ రోడ్డు పనులు కొనసాగడం లేదన్నారు. ఈ రోడ్ల పూర్తికి వెంటనే చర్యలు తీసుకోవాలని ఉస్మాన్నగర్లోని పాఠశాల విద్యార్థులు, వివిధ కాలనీవాసులు సంబంధిత ప్రభుత్వ అధికారులకు, తెల్లాపూర్ మున్సిపాలిటీ కమిషనర్ను అభ్యర్థించారు.

## రైతుకు ధీమా రైతు బీమా

కోహెడ మేజర్ న్యూస్ :మండలం లోని నకిరకొమ్ముల గ్రామం లో ఇటీవల మరణించిన రైతు గుడ్ల ప్రశాంత్ ఇంటి వద్ద రైతుభీమ పథకం లో భాగంగా వారి నామినీ వివరాలు సేకరించడం జరిగింది ఈ సందర్భంగా ఏఈఓ రాకేష్ మాట్లాడుతూ పట్టాదారు పాసు పుస్తకం ఉండి 18 నుండి 59 సంవత్సరాల లోపు వయస్సు కలిగిన రైతులకు ప్రభుత్వమే ఉచితంగా భీమా సౌకర్యం కల్పిస్తుంది అని తెలిపారు రైతులు ఏదైనా కారణం చే మరణిస్తే రైతుకుటుంబానికి 5 లక్షల రూపాయలు అందజేస్తుందని తెలిపారు ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుంకరి సారయ్య ,కరణ్ సింగ్ రైతులు తదితరులు పాల్గొన్నారు.



## అబాకాస్ లో సత్తా చాటిన ఆదర్శ విద్యార్థులు



కోహెడ మేజర్ న్యూస్:మండల కేంద్రంలోని శ్రీ ఆదర్శ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల విద్యార్థులు కరీంనగర్ లో ఆదివారం నిర్వహించిన జోనల్ స్థాయి అబాకాస్ కాంపిటేటివ్ ఎగ్జామ్ లో సత్తా చాటారు. జోనల్ స్థాయిలో ప్రతిభ చాటిన విద్యార్థిని విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్ యశోద శైలజ, కరస్పాండెంట్ యశోద అంజయ్య ఉపాధ్యాయ బృందం అభినందించారు.జూనియర్స్ విభాగం జోనల్ స్థాయిలో ద్వితీయ స్థానం పొందిన నీల ప్రవీణ రాష్ట్ర స్థాయికి అర్హత సందించినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో మరింత గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ప్రతిభ చాటిన విద్యార్థిని విద్యార్థులకు అబాకాస్ కాంపిటేటివ్ ఎగ్జామ్ సంస్థ తరపున జ్ఞాపికలు సర్టిఫికెట్లు అందజేశారు. అబకాస్ లో విద్యార్థులకు మెలకువలు నేర్పి పాఠశాల గణిత టీచర్లు ప్రియాంక, నమిత, దివ్యలను పాఠశాల సిబ్బంది అభినందించారు. అబాకాస్ పోటీ పరీక్షలలో మరింత నైపుణ్యం పొందేలా విద్యార్థులను తీర్చిదిద్దాలని కోరారు.

## సీపీఐ శతజయంతి బహిరంగ సభకు తరలిన సీపీఐ నాయకులు

### :సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్

చేర్యాల మేజర్ న్యూస్ : చేర్యాల: వందేళ్లు సుదీర్ఘమైన పోరాటాలు చేసిన ఘనత భారత కమ్యూనిస్టు పార్టీ, స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ప్రధాన ప్రతిపక్షంగా పార్లమెంట్ లో పనిచేసిన చరిత్ర తమ పార్టీదేనని సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ అన్నారు. సీపీఐ 100 వసంతాల వేడుకల సందర్భంగా నల్లగొండలోని ఎన్జీ కళాశాల మైదానంలో సోమవారం నిర్వహించే బహిరంగ సభకు చేర్యాల మండలం నుంచి సీపీఐ శ్రేణులు వాహనాల్లో తరలివెళ్లారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న కాన్పూర్ లో సీపీఐ ఆవిర్భవించిందన్నారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో, కార్మిక సమస్యల పరిష్కారంలో సీపీఐ అనేక పోరాటాలు చేసిందని తెలిపారు. నైజాంకు వ్యతిరేకంగా, వెట్టిచాకిరి, దోపిడీ నుంచి విముక్తి కోసం ఉద్యమాలు చేశారని చెప్పారు. సీపీఐ నాయకత్వంలో మహత్తర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం జరిగిందన్నారు. ఈ బహిరంగ సభలో



భవిష్యత్తులో సీపీఐ బలోపేతం, పోరాట కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. తరలివెళ్లిన వారిలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, కుడిక్యాల బాల్ మోహన్, డివిజన్ నాయకులు కత్తుల భాస్కర్ రెడ్డి, పొన్నబోయిన మమత, గజ్జల సురేందర్, ఆరుట్ల లింగం, మల్లిగారి నర్సింహులు, కొమ్ముల విజయ, కొత్త మల్లయ్య, రామగల్ల భూమయ్య, హమాలీ లక్ష్మణ్, మహేష్, కనకయ్య తదితరులు ఉన్నారు.

## బొల్లారం ఉన్నత పాఠశాలలో ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

### :గురువులను సన్మానించిన పూర్వ విద్యార్థులు

జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనాలకు ఆదివారం వేదికైంది. ఇదే పాఠశాలలో 2005-06 పదో తరగతి బ్యాచ్ కు చెందిన విద్యార్థులు సమ్మేళనంలో పాల్గొన్నారు.కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి ఆప్యాయంగా పలకరించుకున్నారు.ఒకరికొకరు పరిచయాలు చేసుకుంటూ సరదాగా గడిపారు. తమకు విద్య నేర్పిన గురువులను ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. సహపంక్తి భోజనాలు చేసి ఆనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు దేవయ్య, జయలక్ష్మి, మనీ, బుచ్చిరెడ్డి, మోహన్ రెడ్డి, రమీలాదేవి, పూర్వ విద్యార్థులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## జిల్లా సహకార కేంద్రం బ్యాంకు మేనేజర్గా కే వేణుగోపాల్ రెడ్డి పదవి బాధ్యతలు స్వీకరణ



కౌడిపల్లి మేజర్ న్యూస్: కౌడిపల్లి మండల జిల్లా సహకార కేంద్రం బ్యాంకు మేనేజర్ గా కే వేణుగోపాల్ రెడ్డి సోమవారం నాడు పదవి బాధ్యతలు స్వీకరించారు. తను రామాయంపేట డిసిసిబి బ్రాంచ్ నుంచి ఇక్కడికి బదిలీ అయ్యారని, ఇక్కడ పనిచేసినటువంటి బ్రాంచ్ మేనేజర్ ప్రద్యుమ్న రెడ్డి టేక్మాల్ మండలానికి బదిలీ అయ్యారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ బ్యాంకు వినియోగదారులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని బ్రాంచికి సంబంధించిన ఏవైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఇందులో భాగంగా స్వయం సహకార సంఘాలు సి.బి.ఆర్.ఎం, ఏపీ ఎంఎస్, సి సి టీం లతో సమావేశాన్ని ఏర్పాటు చేసి అర్హులైన వారికి లోన్లు ఇవ్వడం లోన్లు తీసుకున్న వారి దగ్గర నుండి రికవరీ కూడా సమయానికి కట్టించేలా చూడాలని ఈ సందర్భంగా పలు సూచనలు టీమ్లకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు



## ముమ్మరంగా కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే

కౌడిపల్లి మేజర్ న్యూస్: మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే ముమ్మరంగా కొనసాగుతుంది. కౌడిపల్లి మండల కేంద్రంలో సోమవారం నాడు పంచాయితీ కార్యదర్శి వెంకటేశం, కారోబార్ ఎల్లం ఇంటింటికి వెళ్లి ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను సేకరించి మొబైల్ యాప్ నమోదు చేస్తున్నారు. ఈ సందర్భంగా కౌడిపల్లి ఎంపీడీవో శ్రీనివాస్ కొనసాగుతున్న సర్వేను పరిశీలించారు. మండల కేంద్రంతో పాటు తునికి, ధర్మసాగర్ , కుకుట్లపల్లి, దేవులపల్లి గ్రామాలను కూడా దగ్గరుండి పరిశీలించడం జరిగింది.

## మున్నూరు కాపు సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



రామాయంపేట మేజర్ న్యూస్: రామాయంపేట పట్టణంలో సోమవారం నాడు మున్నూరు కాపు సంఘం మెదక్ జిల్లా 2025-26 కు క్యాలెండర్ ను ఆవిష్కరించారు. మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దేమె యాదగిరి, జిల్లా అధ్యక్షులు బట్టి ఉదయ్ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్నూరు కాపులు వ్యవసాయం పైన ఆధారపడి ఉన్నందున వారికి ప్రభుత్వం తరఫున వచ్చే సహాయ సహకారాలు అందజేయడానికి కృషి చేస్తామని తెలిపారు. రాజకీయ పదవులలో ఐక్యంగా ఉండి, ముదిరాజు లు ఎదుర్కొంటున్న సమస్యలను సాధించుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు అల్లాడి నారాయణ, బీర రామచంద్రం, కర్ల వెంకటి, బాజ రామరాజు, నక్క సిద్ధ రాములు, నక్క శ్రీనివాస్, వీర ఆంజనేయులు, లాల నాగరాజు, బీర రాము, బోనగిరి శేఖర్, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

# మధురానగర్ సంక్షేమ సమితి 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ





వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: డివిజన్ పరిధిలోని మధురానగర్ సంక్షేమ సమితి –2025 నూతన సంవత్సర కాలమానిని (క్యాలెండర్) ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం రాత్రి జరిగింది. కాలనీలోని శ్రీ సాగి రామకృష్ణం రాజు సామాజిక భవనంలో ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మధురానగర్ సీఐ జి.శ్రీనివాస్ వర్మ, గౌరవ అతిథిగా డివిజన్ కార్పొరేటర్ దేదీప్య విజయ్ హాజరై క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంక్షేమ సమితి ప్రస్తుత అధ్యక్షులు మనోహర్‌రావు మాట్లాడుతూ ముందుగా అతిథులకు, కాలనీ వాసులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యంగా కాలనీలో హాస్టళ్ల వలన కొన్ని అసాంఘిక కార్యక్రమాలు, ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతోందని, వీటిని అదుపు చేసేందుకు పోలీసు అధికారులు శ్రద్ధ తీసుకుని పెట్రోలింగ్ పెంచాలని సీఐని కోరారు. సీఐ శ్రీనివాస వర్మ మాట్లాడుతూ కాలనీలోని సీసీ కెమెరాల ద్వారా చాలా వరకు దొంగతనాలను గుర్తించి, ముఖ్య ంగా వాహన దొంగలను త్వరగా పట్టుకోవడం, వారి నుండి దొంగిలించిన వస్తువులను సకాలంలో రికవరీ చేయడం జరుగుతోందన్నారు. ఈ క్రమంలో హాస్టళ్ల నిర్వాహకులతో ఇదే సామాజిక భవనంలో మీటింగ్ నిర్వహించి, వారికి తగిన సూచనలు ఇస్తామని తెలిపారు. కాగా, మధురానగర్ కాలనీతోపాటు చుట్టు పక్కల కాలనీల వాసులు తమకు మంచి సహకారం అందిస్తున్నారని, దీనివలన మధురానగర్ పోలీస్ స్టేషన్ 'ఏ' గ్రేడ్ కేటగిరీలోకి చేరడం జరిగిందని సీఐ శ్రీనివాస్ వర్మ తెలిపారు. ఇక నూతన సంవత్సరం సందర్భంగా ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు జరిగినట్లు ఎవరి దృష్టికి వచ్చినా వెంటనే ఫోన్ ద్వారా తమకు సమాచారం అందించాలని సూచించారు. అనంతరం ముఖ్య అతిథి, గౌరవ అతిథులను సంక్షేమ సమితి వారు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో సంక్షేమ సమితి ప్రధాన కార్యదర్శి కోడే సాంబశివరావు తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక సదుపాయాలకు నిధులు మంజూరు చేయాలి



హయత్ నగర్, మేజర్ న్యూస్: ఎన్నో నెలలుగా డివిజన్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని, విస్తరిస్తున్న శివారు ప్రాంతాల మౌలిక సదుపాయాలకు నిధులు మంజూరు చేయాలని జిహెచ్‌ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి, హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి కలిసి హాజరైన ప్రజావాణి కార్యక్రమంలో హయత్ నగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ తిప్పర్తి యాదయ్య నిర్వహించిన కార్యక్రమంలో వారు లేని ఖాళీ కుర్చీకి సమస్యలను తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్లో కొత్తగా నిర్మిస్తున్న ఇళ్లకు ఇంటి నెంబర్లను నెల, 15 రోజుల క్రితమే ఇచ్చి ఎన్నో సంవత్సరాల క్రితం ఇంటి నెంబర్ వచ్చినట్లు దొంగ పర్మిషన్లు సృష్టించి తప్పుడు పత్రాలను విడుదల చేస్తూ జిహెచ్‌ఎంసి నిబంధనలను అధికారులు ఉల్లంఘిస్తున్నారన్నారు. వీటిపై వెంటనే ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని అని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమం నిర్వహించిన డిప్యూటీ కమిషనర్ సంబంధిత అధికారి లాంగ్ లీవ్ లో ఉండడం వలన ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ కి బాధ్యతలు తాత్కాలికంగా ఇవ్వడంతో తాను కూడా అందుబాటులో లేకపోవడంతో జోనల్ కమిషనర్ కి సమస్యలు తెలియజేయడంతో అధికారుల మధ్య సంబంధం లేకపోవడం వలన డివిజన్లో ఉన్న ప్రధాన సమస్యలను ఎవరికి చెప్పలేని దీనమైన పరిస్థితిలో ఉన్నామని అన్నారు. ప్రజా పాలనలో చేస్తున్న ఇందిరమ్మ ఇల్లుల సర్వే కేవలం కాంగ్రెస్ నాయకులకే నా లేక రాష్ట్ర ప్రజలందరికా. ప్రజలందరికీ అయితే కనీసం స్థానిక కార్పొరేటర్లకు సమాచారం ఇవ్వకుండా సర్వే చేస్తున్న అధికారులు స్వయంగా జిహెచ్‌ఎంసి వారైనా లేక నకిలీ అధికారుల అనే తెలియని పరిస్థితిలో ప్రజలు ఆందోళన పడుతూ మమ్మల్ని సంప్రదిస్తున్నారని, అదేవిధంగా ఇంతకుముందున్న టీఆర్ఎస్ ప్రభుత్వం దళిత బంధు కేవలం వాళ్ళ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఇచ్చిన విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే పద్ధతిలో వ్యవహరిస్తున్నారని ప్రజలు మాతో అంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్‌ఎంసి లైట్స్ విభాగం, అర్బన్ బయోడైవర్సిటీ,టౌన్ ప్లానింగ్, ఇతర సంబంధిత అధికారులు, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సరంను పురస్కరించుకుని వెస్ట్ జోన్ ఆధ్వర్యంలో ఇంటరాక్షన్ కమ్ కో–ఆర్డినేషన్ సమావేశం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని,ఈనెల 31వ తేదిన వెస్ట్ జోన్ పరిధిలో పబ్లిక్ ప్లేసెస్‌లో నిర్వహించే ఏంటర్‌టైన్‌మెంట్ కమ్ అమూజ్‌మెంట్ (బబ్స్,బార్,అండ్ రిస్టారెంట్,స్టార్ హోటళ్లు) యాజమాన్యాలు సెఫ్ట్ అండ్ సెక్యూరిటీపై తీసుకోవల్సి జాగ్రత్తల గురించి ప్రత్యేకంగా వెస్ట్ జోన్ డి.సి.పి. విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో ఇంటరాక్షన్ కమ్ –కో –ఆర్డినేషన్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మేనేజర్లు,సెక్యూరిటీ ఆఫీసర్లు, లైసెన్స్ హోల్డర్లులు పాల్గొన్నారు. నూతన సంవత్సరం పేరిట విచ్చలవిడిగా అసభ్యక రంగా ప్రవర్తిస్తే డయల్ 100కు ఫోన్ చేయాలని డి.సి.పి. కోరారు. ఏస్టాబ్లిష్‌మెంట్‌లు మైనర్‌లకు ఏమాత్రం ఆల్కాహాల్‌ను అనుమతించవద్దని ,ఏవరైనా డ్రింక్‌చేస్తే,ఆలాంటివారు ప్రత్యేకంగా డ్రైవర్లను ఏర్పాటు చేసుకుని,క్షేమంగా ఇంటికి చేరుకోవాలన్నారు. న్యూ ఇయర్ అర్ధరాత్రి డ్రంక్ అండ్ డ్రైవ్‌వల్ల జీరో రోడ్డు యాక్సిడెంట్లు కావాలన్నారు. ఏస్టాబ్లిష్‌మెంట్ పరిసరరాల్లో సి.సి.కెమెరాలను ఏర్పాటు చేశామని,ఏమాత్రం తాగిన మైకంలో విచ్చలవిడిగా వ్యవహరిస్తే,ఆలాంటి వారిమీద కఠిన చర్యలు తీసుకుంటామని,ఏస్టాబ్‌లిష్‌మెంట్లమీదకూడ చర్యలు తీసుకోవల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో వెస్ట్ జోన్ అదనపు డి.సి.పి.టి.వి. హనుమంత్‌రావు,బంజారహిల్స్ ,జూబ్లీహిల్స్,పంజాగుట్ట,ఎస్.ఆర్.నగర్ డివిజన్ల ఏ.సి.పి.లు ఎస్. వెంకట్‌రెడ్డి,పి.వెంకటగిరి,ఎస్. మోహన్‌కుమార్,పి. వెంకటరమణలతోపాటు వెస్ట్ జోన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల ఇన్‌స్పెక్టర్లు కె.ఎం. రాఘవేంద్ర,సిహెచ్. పరశురామ్,కె. వేంకటేశ్వర్‌రెడ్డి, ఎం.శ్రీనివాసులు,బండారి శోభన్,జి. శ్రీనివాస్, టి. శ్రీనాథ్‌రెడ్డి, ఎస్.వీరా శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రెడ్‌హిల్స్‌లోని ప్రభుత్వ ఎం.ఎన్.జె.క్యాన్సర్ ఆసుపత్రిలో రోగుల సహాయకులకు అన్నదానం వడ్డించిన ఎస్. ముజీబ్‌హుస్సేనీ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు,టి.ఎన్.జి.ఓ.కేంద్ర సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.ఎస్.ఎం.హుస్సేనీ (ముజీబ్) ఆధ్వర్యంలో సోమవారం రెడ్‌హిల్స్‌లోని ప్రభుత్వ ఎం.ఎన్.జె. క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న రోగుల సహాయకులకు డా. ఎస్. ముజీబ్‌హుస్సేనీ ప్రత్యేకంగా అన్నదానం చేశారు. ఈ సందర్భంగా 600 మంది రోగుల సహాయకులకు ప్రత్యేకంగా అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ కె.ఆర్.రాజ్‌కుమార్,ఉపాధ్యక్షులు కె. శ్రీనివాస్, కేంద్ర సంఘం తరపున బి. శంకర్,జిల్లా సభ్యులు వైదిక్,శ్రీధర్‌నాయుడు,పి.ఆర్.ఓ. మహ్మద్ వహీద్,క్యాన్సర్ యూనిట్ ప్రతినిధులు శివకుమార్,చంద్రశేఖర్, సభ్యులు సాయికృష్ణ ,శివకుమార్,ఈ.ఎన్.టి. తూముకుంట రాజు తదితరులు పాల్గొన్నారు.

# సహాయం చేయండి

**బ్లడ్ క్యాన్సర్‌తో చికిత్సపొందుతున్న బంతా రోహిత్ సహాయంకోసం ఎదురు చూపు**



అల్లాపూర్, మేజర్‌న్యూస్ :సాయం చేయాలి అంటే ధనవంతులై ఉండాల్సిన అవసరం లేదు... తోటి వారికి సాయపడాలి అని మనసు ఉంటే చాలు... ఎంత చిరు ఉద్యోగి అయినా మానవత్వం చాటు కోవచ్చు... లైన్స్‌క్లబ్ బంజారాహిల్స్ మాజీ అధ్యక్షుడు, ప్రముఖ సామాజికవేత్త కెల్లా వెంకట్రావు అన్నారు. సోమవారం బ్లడ్ క్యాన్సర్‌తో ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న బంతా రోహిత్, వయస్సు 19 సంవత్సరాలు ఇతను బ్లడ్ క్యాన్సర్‌తో (ఎమ్ఎన్‌జె ఇన్‌స్టూట్ ఆఫ్ అంకాలజీ అండ్ స్టేట్ క్యాన్సర్ ఇన్‌స్ట్యూట్‌లో) చికిత్స పొందుతున్నారని కెల్లా వెంకట్రావు తెలిపారు. ఆయన స్నేహితులతో కలిపి సుమారు 30వేల రూపాయలు వసూలు చేసి రోహిత్‌కు ఆర్థిక సహాయం చేసినట్లు ఆయన తెలిపారు. వైద్య ఖర్చులు సుమారు 50 లక్షల వరకూ అవుతుందని వైద్యులు తెలిపారన్నారు. వీరికి ఎవరైనా ఆర్థిక సహాయం చేయాలనికుంటే (బ్యాంకు పేరు ఇండియన్ ఓవర్‌సిస్ బ్యాంక్, ఎకౌంట్ నెంబరు 112901000011381, ఐఎఫ్ఎస్‌సి కోడ్ ఐఓబిఎ0001129, ఫోన్ నెంబరు 7330793182కు సంప్రదించి ఎవైనా ఆర్థిక సహాయం చేయవచ్చని కెల్లా వెంకట్రావు తెలిపారు.

# అన్నప్రసాద వితరణ కార్యక్రమం




నిజాంపేట్ మేజర్ న్యూస్ : బాచుపల్లి మమత మెడికల్ హాస్పిటల్, కాలేజ్ వద్ద క్రోధి నామ సంవత్సర ధనుర్మాస అమావాస్య రోజును పురస్కరించుకుని సోమవారం అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కాసాని సుధాకర్, కొలన్ వీరేంద్ర రెడ్డి, ప్రదీప్ లు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా వ్యవస్థాపక కోశాధికారి తూములూరి అనిల్ కుమార్ గుప్త, వంగపల్లి నవీన్ కుమార్, భార్గవ్, పద్మావతి, వినయ్, కిరణ్, మహాదేవ్, సౌమ్య, ఆర్య వైశ్య సోదరి సోదరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 200 మందికి అన్నదానం చేశారు.

## కురుమ విద్యార్థిని,విద్యార్థులకు మెరిట్ అవార్డులను అందజేసిన ఎమ్మెల్సీ యెగ్గే మల్లేశం




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రాష్ట్రంలోగల కురుమలు విద్యా రంగంలో అభివృద్ధి చెందాల్సిన అవసరం ఏంతైనా ఉందని రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షులు,ఏమ్మెల్సీ యెగ్గే మల్లేశం అన్నారు. ఆదివారం ఆఫ్జల్‌గంజ్‌లోని రాష్ట్ర కురుమ సంఘం భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని విద్యార్థిని,విద్యార్థులకు మెరిట్ అవార్డులు,నగదు పురస్కాలను అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వేంకటేశ్వర్ గీతా గోటి ఆర్.మురలీధర్,సి.రాఘవేందర్,కట్ట మల్లేశం,దేవర రాజేశ్వర్,కె. నరసింహ,నర్స విశాల్, దేవర కృపాకర్,ఎం.రాజేందర్,సి. కిశోర్,సి.విక్రమ్,ఎం. నవీన్,ఏ .సాయికాంత్, కాలే అమర్‌నాథ్,టి. అరుణ్‌కుమార్‌లతోపాటు విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎన్నో ఏళ్లుగా సాగు చేసుకుంటున్న భూములు గిరిజనులకే దక్కాలి

## - వెలిమెల మాజీ సర్పంచ్ రాజ్యం మహిపాల్ గౌడ్ - తహశీల్దార్ కార్యాలయం ముందు వెలిమెల తాండ గిరిజనుల బైఠాయింపు

రామచంద్రాపురం మేజర్ న్యూస్ : తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని వెలిమెల తాండలో గల బిలాదాకల భూములు ఎన్నో ఏళ్లుగా తాము సాగు చేసుకుంటున్నామని కావున ఆ భూములు తమకే దక్కాలని గిరిజనులు సోమవారం రామచంద్రాపురం తహశీల్దార్ కార్యాలయం ముందు బైఠాయించారు. ఈ సందర్భంగా గిరిజనుల పరిరక్షణ నాయకుడు, వెలిమెల మాజీ సర్పంచ్ రాజ్యం మహిపాల్ గౌడ్ మాట్లాడుతూ... వెలిమెల, కొండకల్ ప్రాంతాలకు చెందిన గిరిజనులు గత 80 సంవత్సరాల నుండి భూములు సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని అన్నారు. అప్పటి నుండి గిరిజనులు ప్రభుత్వ కార్యాలయం చుట్టూ తిరుగుతూ భూములను తమకు చట్టపరం చేయాలని కోరినప్పటికీ ఇప్పటివరకు అధికారులు స్పందించలేదని అన్నారు. ఎన్నో సంవత్సరాలుగా కబ్జాలో ఉన్న తమ భూములలో ప్రస్తుతం అధికారులు బడా బాబులకు కట్టపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. జిల్లా ఉన్నతాధికారుల నుండి మండల అధికారుల వరకు ఉన్నత వర్గాలకు సహకరిస్తున్నారని అన్నారు. ఈ ప్రాంతంలో గల భూముల వివరాలు తమకు అందించాలని కోరుతూ తహశీల్దార్ కార్యాలయం వద్దకు ఈ రోజు రావడం జరిగిందని తెలిపారు. వెంటనే తమకు ఈ భూమికి సంబంధించిన పూర్తి వివరాలు సమాచార చట్టం ప్రకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. గిరిజనుల భూములు గిరిజనులకే దక్కాలని, లేనిఎడల ఎంత



దూరమైనా వెళ్లి భూములు దక్కించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం ఒంటిగంట నుంచి ఆరు గంటల వరకు గిరిజనులు పెద్ద సంఖ్యలో తహశీల్దార్ కార్యాలయం ముందు బైఠాయించారు. ఈ కార్యక్రమంలో అన్యా నాయక్, గోపాల్ నాయక్, మున్ని, అంజమ్మ, గిరిజనులు పాల్గొన్నారు.

# న్యూ ఇయర్ కు గణేష్ గడ్డ దేవాలయం ముస్తాబు :ఆలయ ఈవో ఎన్ లావణ్య

పటాన్ చెరు మేజర్ న్యూస్: కొత్త సంవత్సరం ను పురస్కరించుకొని జనవరి 1న గణేష్ గడ్డ విఘ్నేశ్వరుడిని దర్శించుకునేందుకు వచ్చే భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఈవో ఎన్ లావణ్య తెలిపారు. మండలంలోని రుద్రారం శివార్ లో గల విగ్నేశ్వరుడి ఆలయంలో ఆలయ ఈవో లావణ్య ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొత్త సంవత్సరం పురస్కరించుకొని జనవరి 1న తెల్లవారుజామునుంచే విఘ్నేశ్వరుడిని దర్శించుకునేందుకు భక్తులు భారీగా తరలి వస్తారని చెప్పారు. వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయంలో క్యూలైన్,అన్నదానం, మంచినీటి సౌకర్యం తో పాటు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది ఈశ్వర్, పూజారులు తదితరులు పాల్గొన్నారు.



# ఖమ్మంపల్లి పంచాయతీ కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలి

## : అడిషనల్‌కు ఉపసర్పంచ్ పిర్యాదు

మునిపల్లి, మేజర్ న్యూస్ : గత ప్రభుత్వ హయాంలో అప్పటి అధికారులు, తాజా , మాజీ జడ్పీటిసి పైతర మీనాక్షి సాయికుమార్ అదేశాల మేరకు మండలంలోని ఖమ్మం పల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణం పనులు చేపట్టడం జరిగిందని,అందుకు సంబంధించిన బిల్లులు చెల్లించడంలో గ్రామపంచాయతీ కార్యదర్శి శివకుమారి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సోమవారం ఆ గ్రామ మాజీ ఉపసర్పంచ్ తుడుం సుభాష్ ప్రజావాణిలో అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాల పారి గోడ నిర్మాణాకి ఎన్ఆర్ఈజీఎస్ కింద 2022 లో మన ఊరు మన బడి కింద పనులు చేపట్టిన నిధులు రూ 3.38000 గ్రామపంచాయతీ ఖాతాలో జమ అయ్యాయని వాటిని చెల్లించమని కోరితే జిపి తీర్మానం కావాలని మాపై వత్తిడి చేస్తుందని ఫిర్యాదులో పేర్కొన్నారు. అలాగే డబ్బులు ఇవ్వమని



అడిగితే గ్రామంలో తాము చేపట్టిన పనులకే డబ్బులు రావడం లేదని మీకు ఎక్కడినుండి చెల్లించాలని బదులు సమాధానం చెబుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బిల్లులు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## అంగన్వాడి టీచర్లకు ఇక..ముఖ ధ్రువీకరణ పై శిక్షణ



మద్దూర్/మేజర్ న్యూస్: మద్దూరు మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మండలంలోని వల్లంపట్ల రెండవ అంగన్వాడి కేంద్రంలో ఉమ్మడి మద్దూరు మండలం అంగన్వాడి టీచర్లకు సోమవారం ఇక ముఖ ధ్రువీకరణ అమలు పై అంగన్వాడి కేంద్రాల్లో నిర్వహించేందుకు అంగన్వాడీ టీచర్లకు అవగాహన శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిడిపిఓ రమాదేవి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే ఏడు నెలల నుండి మూడు సంవత్సరాల లోపు పిల్లలకు బాలామృతం, గుడ్లు పోషకాహారం లబ్ధిదారులకు సక్రమంగా అందేలా పోషణ్ ట్రాకర్ యాప్ లో ముఖ ధ్రువీకరణ పద్ధతి ద్వారా పంపిణీ పై శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పుష్పలత, సూపర్వైజర్ రేణుక, బ్లాక్ కోఆర్డినేటర్ కనకయ్య అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## హెడ్ కానిస్టేబుల్ సాయికి నివాళులు అర్పించిన పోలీస్ అధికారులు



కొల్చారం మేజర్ న్యూస్: మెదక్ జిల్లా కొల్చారం మండలంలోని పోలీస్ స్టేషన్లో ఆదివారం హెడ్ కానిస్టేబుల్ పోలీస్ స్టేషన్లో ఉన్నటువంటి చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సాయి కుమార్ కి నర్సాపూర్ తన నివాసంలో సోమవారం మెదక్ జిల్లా ఎస్.పి.డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్. ఆదేశానుసారం జిల్లా అదనపు ఎస్.పి. అడ్మిన్ శ్రీ.ఎస్.మహేందర్ కుల్చారం పోలీస్ స్టేషన్ పరిధి లో ఆత్మహత్య చేసుకున్న హెడ్ కానిస్టేబుల్ సాయికుమార్ మృతదేహానికి పూలమాల వేసి నివాళు అరిపించారు. సాయి కుమార్ కుటుంబానికి పరామర్శించి అన్నీ విధాలుగా అండగా ఉంటామని భరోసానిచ్చారు.సాయి కుమార్ మరణ వార్త పోలీస్ యంత్రాంగాన్ని కలచివేసిందని, ప్రగడ సంతాపాన్ని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మెదక్ డిఎస్పి శ్రీ.ప్రసన్న కుమార్ మరియు రూరల్ సిఐ రాజశేఖర్ రెడ్డి మరియు నర్సాపూర్ ఎస్ఐ .లింగం ,కుల్చారం ఎస్ఐ . మహమ్మద్ గౌస్ .పోలీస్ బృందం పాల్గొన్నారు.

# ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ఆహ్వానం



సంగారెడ్డి మేజర్ న్యూస్ : సంగారెడ్డి జిల్లా వీరశైవ లింగాయత్ సమాజం తేది 05 జనవరి 2025 న జె ఆర్ ఆర్ గార్డెన్ సంగారెడ్డిలో జరిగే నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు శివ, సురేష్ శెట్కర్ ను ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమములో నూతన అధ్యక్షులు ఇప్పపల్లి నర్సిములు, కోశాధికారి సంతోష్ పాటిల్, యూత్ అధ్యక్షులు బుగ్గాన్నగారి మల్లికార్జున్, వి నాగరాజు, సోమరపు నీల కంఠం, యూత్ ప్రధాన కార్యదర్శి నవీన్ రామోజీ తదితరులు పాల్గొన్నారు.

# పౌరుల హక్కులకు విఘాతం కలిగిస్తే చర్యలు



మద్దూరు/మేజర్ న్యూస్: భారత రాజ్యాంగం పౌరులకు ప్రసాదించిన హక్కులకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు మద్దూర్ ఏఎస్ఐ విజయ్ కుమార్ అన్నారు. మద్దూరు మండలంలోని వల్లంపట్ల గ్రామంలో సోమవారం పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ విజయ్ కుమార్ మాట్లాడుతూ పౌర హక్కులకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి ఒక్కరు అంటరానితనం నిషేధించాలని కులమత బేధాలు లేకుండా చూడాలని గ్రామస్తులను కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రమేష్, గ్రామ రెవెన్యూ ఇంచార్జ్ పి వెంకటేశం, పంచాయతీ కార్యదర్శి కిరణ్ కుమార్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

## : అతివేగంతో ప్రాణాలు కోల్పోయిన మహిళ




కొల్చారం మేజర్ న్యూస్ : అతివేగంతో కారు నడపడంతో ప్రాణాలు కోల్పోయిన మహిళ హైదరాబాద్ నుండి మెదక్ వైపుగా వెళ్తున్న కారు 765%ణ% రోడ్డుపై మెదక్ జిల్లా లోని కొల్చారం మండలం అప్పాజీపల్లి గ్రామ స్కూల్ పరిసర ప్రాంతంలో విద్యుత్ స్తంభానికి ఢీకొట్టిన టీ స్ 10. ఫ్ ఫ్ 3427 నెంబర్ గల కార్ లో ఉన్నటువంటి హైదరాబాద్ షేక్ పేట కు చెందిన నవ్య (28) మృతి చెందినట్లు తెలుస్తుంది ఇంకా పూర్తి వివరాలు తెలియనున్నాయి.

# వ్యక్తి అదృశ్యం



రేగోడు సూర్య మేజర్ న్యూస్: హరిజన్ నాగయ్య(45 ) అనే వ్యక్తి అదృశ్యమైన సంఘటన29తేదీ నా రేగోడు మండలం కొండాపురం గ్రామంలో చోటుచేసుకుంది. ఏఎస్ఐ మల్లయ్య శుక్రవారం వెల్లడించిన వివరాల ప్రకారం అదృశ్యమైన వ్యక్తి నాగయ్య జగిర్యాల గ్రామానికి వెళ్లి వస్తానని సుమారు ఉదయం11 గంటలకు వెళ్లడం జరిగిందని, ఆయన తిరిగి రాకపోవడంతో చుట్టుపక్కల బంధువుల వద్ద వెతికిన ఆచూకీ తెలియకపోవడంతో ఆయన తనయుడు హరిజన్ దుర్గాప్రసాద్ ఫిర్యాదు చేయడం జరిగిందని ఏఎస్ఐ మల్లయ్య తెలిపారు. ఈయన ఆచూకీ తెలిసినవారు,8712657926 ఫోన్ నెంబర్ కు తెలియజేయాలని ఏఎస్ఐ పేర్కొన్నారు.